సిద్దిపేట సంగారెడ్డి
మెదక్
శనివారం 29 నవంబర్ 2025
పేజీలు : 10



2లో

నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో రమాదేవి



2లో

# పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ జరగాలి



## రెండవ రోజు ముమ్మర నామినేషన్లు

**సర్పంచ్ స్థానాలు152**

వార్డు సభ్యులు 186 నామినేషన్ స్వీకరణ



2లో

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ఏర్పాటు

## రెండవ రోజు ముమ్మర నామినేషన్లు సర్పంచ్ స్థానాలు152 వార్డు సభ్యులు 186 నామినేషన్ స్వీకరణ

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 28:**
జిల్లా లోని మెదక్ డివిజన్ పరిధిలోని జరుగుతున్న స్థానిక ఎన్నికలలో శుక్రవారం నాడు సర్పంచ్ స్థానాలకు 152 వార్డ్ మెంబర్లకు 186 నామినేషన్లు వేయడం జరిగిందనీ జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అల్లదుర్గ్ 14 సర్పంచ్,11 వార్డు సభ్యులు, హవేలీఘనాపూర్ 49 సర్పంచ్,65 వార్డు సభ్యులు,పాపన్నపేట్ 25 సర్పంచ్,22 వార్డు సభ్యులు,రేగోడు 18 సర్పంచ్,11 వార్డు సభ్యులు, శంకరం పేట్ (ఏ) సర్పంచ్ 17, 40 వార్డు సభ్యులు,టేక్మాల్ 29 సర్పంచ్,37 వార్డు సభ్యులకు నామినేషన్లు వచ్చాయని తెలిపారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో రమాదేవి

**అల్లాదుర్గం నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం మెదక్ ఆర్ డి ఓ రమాదేవి సందర్శించి పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ స్వీకరణలో నిబంధనలను పాటిస్తూ , సజావుగా ప్రక్రియ జరిగేలా అధికారులు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, మండల పరిషత్ సూపర్డెంట్ చంద్రశేఖర్, ఏఎస్ఐ గాలయ్య, జూనియర్ అసిస్టెంట్ సజ్జద్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ఏర్పాటు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్28** స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రజలు, అధికారులు, పోలీస్ శాఖకు సహకారం అందించాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ కోరారు. శుక్రవారం కౌడిపల్లి,తునికి మూట్రాజ్‌పల్లి, వెంకట్రావుపేట్, తిమ్మాపూర్, వెల్మకన్న గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఏర్పాటు, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ మురళితో కలిసి పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ తూప్రాన్ సబ్‌డివిజన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి పగడ్బందీ చర్యలు చేపట్టామని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా ఓటు వేసే వాతావరణాన్ని పోలీసులు కల్పిస్తున్నామన్నారు గ్రామాల్లో శాంతిభద్రతల కోసం బెల్ట్‌షాపులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు–పోలీసుల మధ్య సమన్వయం కీలకమని అన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో రామారావు, ఏఎస్ఐ మల్లయ్య పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తదితరులు ఉన్నారు





## పకడ్బందీగా నామినేషన్ల ప్రక్రియ జరగాలి

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 28:**
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడు తూ నామినేషన్లు రెండో రోజు ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగేందుకు చర్యలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల ను కచ్చితంగా పాటించాలని, అభ్యర్థులకు సమాన అవకాశాలను కల్పించాలని, అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, శాంతి యుత వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు.



ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణం స్పందిస్తూ సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొదటి విడత నామినేషన్లకు 29వ తేదీ చివరి రోజు కావడంతో అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నామినేషన్ పత్రాలు అధికంగా ఉంచాలని, నామినేషన్లు వెంట వెంటనే స్కాన్ చేసి ఎన్నికల సంఘానికి పంపించేందుకు జి.పి.ఓ లను అదనపు సిబ్బందిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధ్రువపత్రాలతో నామినేషన్ కేంద్రాలను సంప్రదించాలని, సహాయతకు హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని స్పష్టం చేశారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చు వివరాల నమోదుకు ప్రత్యేక బ్యాంక్ ప్రారంభించా లని లావా దేవీలు కచ్చితంగా బ్యాంకు ఖాతా నుండి జరపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు నామినేషన్లు సర్పంచ్ 14 వార్డ్ మెంబర్11

**అల్లాదుర్గం నవంబర్ 28 (ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థ ఎన్నికల్లో రెండో రోజు శుక్రవారం సర్పంచ్ స్థానాలకు 14 నామినేషన్లు నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి తెలిపారు.అల్లాదుర్గం 1, నడిమి తండా 2, రెడ్డిపల్లి 2, చేవెళ్ల 1, మాందాపూర్ 2, కాగితంపల్లి 1, పెద్దాపూర్ 1, అప్పాజీపల్లి 2, రాంపూర్ 2, వార్డు మెంబర్ నామినేషన్లు నడుమి తాండ 5, రెడ్డిపల్లి 4, మాందాపూర్ 1, ముప్పారం 1 వివిధ పార్ట, స్వతంత్ర, అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రెండో రోజు మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థిగా ఉప్పరి సాయికుమార్ నామినేషన్ దాఖలు చేశారు.





## శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 28** :మెదక్ మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామంలో శ్రీకాలభైరవ స్వామి 15 వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ కాలభైరవ స్వామి వారిని శు క్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలభైరవ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి. రాజశేఖర్ పద్మదేవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తపల్లి. కిష్టయ్య,మాజీ సర్పంచ్ స్వప్న సిద్ధు,బిఆర్ఎస్ నాయకులు మాధవరావు వెంకట్రావు కిషన్ రాజా గౌడ్ బాలయ్య రాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలో- అనుమానాస్పద వ్యక్తి అరెస్ట్

### తుప్రాన్ సీఐ రంగా కృష్ణా



**తూప్రాన్ ప్రజాజ్యోతి నవంబర్ 28:** తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ బ్రిడ్జ్ వద్ద శుక్రవారం ఉదయం 10:00 గంటల సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు ఒక వ్యక్తిని ఆపగా, అతని ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో పారిపోవడానికి ప్రయత్నించాడు. పోలీసులు అతడిని వెంటాడి పట్టుకుని విచారణ జరిపినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ తెలిపారు. విచారణలో నిందితుడు తన పేరు కట్ట నవీన్ (వయస్సు 26), తండ్రి బిక్షపతి, పెద్ద చింతకుంట గ్రామం, నర్సాపూర్ మండలం, మెదక్ జిల్లా, ప్రస్తుత నివాసం గణేశ్ నగర్, చింతల్, హైదరాబాద్ అని తెలిపాడు. నవీన్ పోలీసులకు ఇచ్చిన సమాచార ప్రకారం, 25.11.2025 రాత్రి తూప్రాన్ పట్టణంలోని ఒక బిల్డింగ్‌లో దొంగతనం చేసినట్లు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. దొంగతనం చేసిన ఆభరణాలు, వస్తువులను నర్సాపూర్‌లో విక్రయించాలని ఈ రోజు బయలుదేరగా, చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనను గుర్తించి పట్టుకున్నారని తెలిపాడు. అతని వద్ద ఉన్న సంచిని తనిఖీ చేయగా బంగారు ఆభరణాలు 7 తులాలు, వెండి ఆభరణాలు 37 తులాలు,వాచ్‌లు 2,నగదు 20,000 లభ్యమయ్యాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితునిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు సిఐ రంగ కృష్ణ తెలిపారు.

# రాజరికం నుండి వర్గాల పోరుతో నేడు ప్రశాంత ఎన్నికల వరకు

## నక్సలిజం నుంచి శాంతి స్థాపన,,, సమస్యాత్మక గ్రామంగా ఝూన్సీ లింగాపూర్,,, అభివృద్ధికి బాట వేసిన ఆయుర్వేద వైద్యుడు మానుగల రామకృష్ణయ్య,,,,,





**రామాయంపేట (ప్రజాజ్యోతి) నవంబర్ 28** : ఝూన్సీ సింగ్ లింగాపూర్ రామాయంపేట మండలంలో వినూత్న చరిత్ర అనేక విధాలుగా ప్రజల జీవన పోరాటాలు నిదర్శనంగా నిలిచింది తెలంగాణ ప్రాంతంలోనే ఉండి గతంలో 210 సంవత్సరాల క్రితం ఉత్తర ప్రదేశ్ గుర్రాల వ్యాపారి కు చెందిన ఒక రాజ వంశానికి మార్చబడిన చరిత్ర అప్పటి రాణి లింగం మా రెడ్డి అందుకే ఝూంసింగ్ అని పేరు ఉన్న లింగ మా పేరుతో లింగాపూర్ గా ఉన్నది కరువు పడటంతో ప్రజలకు తిండి గింజల కొరకు ఈ గ్రామాన్ని రాజ్యాన్ని దాన దత్తం చేసింది స్వాతంత్రం వచ్చిన తర్వాత ఝూంసింగ్ లింగాపూర్ ఆ రాజవంశం చేతిలో పాలన కొనసాగింది ఝూన్సీ సింగ్ వారసుడు పబ్బి సింగ్ కొడుకు భవాని సింగ్ అనేక భూములను ఆక్రమించుకున్నట్టు కానీ ప్రజలకు సేవ చేసినట్లు తెలుపుతున్నారుఆ రాజవంశం పాలకుల అధికార దివాన్ భవాని సింగ్కు అతని స్నేహితుని మరో వర్గం బేధాప్రాయాలు వచ్చి రాజవంశ పాలకు మరో వర్గంగా కొన్ని సంవత్సరాలు గ్రామం యుద్ధరంగంగా మారింది ఈ పోరాటం ఇరు వర్గాల మధ్య హింస చెలరేగింది ప్రజల తిరుగుబాటు పోరాటంలో భవాని సీన్ ను సత్యనారాయణ సింగ్ లను హ త మార్చారు ఈ పోరాటం మరికొన్ని సంవత్సరాలు కూడా కొనసాగడంతో పోలీసుల పీకటింగులు కొనసాగాయి అందుకే ఈ గ్రామం సమస్యాత్మకంగా పోలీసుల దృష్టిలో జిల్లా చరిత్రలోనే ప్రత్యేక దృష్టితో నిగలో కొనసాగుతున్నది భవాని సింగు భార్య కూడా తన భర్త కొడుకుల కారణమైన మరిది దేవి సింగ్ పూరి నడిబొడ్డులో హతమార్చింది అనంతరం నక్సలిజం కూడా ఈ గ్రామంలో పురుడు పోసుకున్నది పీపుల్స్ వార్డ్ చంద్ర పుల్లారెడ్డి వర్గాల పోరాటంలో ఝూన్సీ లింగాపూర్ కూడా అక్కడికింది ఈ గ్రామానికి చెందిన రాములు అనే మిల్టెంట్ను సిపి వర్గం హత్య కావించడంతో అలకలోలం సంచలనాలకు జామ్ సింగపూర్ నిలయంగా మారింది 2010 నుండి రాజకీయ పార్టీల ప్రభావం ఝూన్సీ లింగాపూర్ పై ఎంతగానో పనిచేసింది నక్సలిజం హింస వర్గ పోరాటాల నుండి ఈ గ్రామం ప్రజలు ప్రజాస్వామ్య రాజకీయ పార్టీల వల్ల ప్రశాంత వాతావరణంలో ఎన్నికలలో పాల్గొని ఐక్యమత్యంతో గ్రామాభివృద్ధికి నడుము కట్టారు సర్పంచుల పదవికి ఎంపీటీసీల ఎన్నికలలో శాంతియుత వాతావరణం తో పాటు పోటీ రాజకీయంలో సాగడం జరుగుతున్నది ఈ గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు మానగల రామకృష్ణయ్య సర్పంచిగా గతంలో రెండుసార్లు ఎన్నిక కావడంతో పాటు బిర్ స్ తెలంగాణ వాదం ఈ గ్రామంలో మారు మోగింది తెలంగాణ పోరాటానికి అనేక ఉద్యమాలకు నడుము కట్టింది జిల్లాలోని తెలంగాణ ఉద్యమానికి జాంసింగ్ లింగాపూర్ ఉద్యమ గడ్డగా పేరుపొందింది ఒక యువకుడు తెలంగాణ కోసం ఆత్మ త్యాగం చేసిన సంఘటన ఇక్కడ నేలకొన్నది స్థానికఎన్నికల్లో టిబి ఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టింది బి ఆర్ఎస్ కు పోటీగా భారతీయ జనతా పార్టీ మాత్రమే నిలవడం విశేషం ఈ రెండు పార్టీల మధ్యనే పోటీ కొనసాగుతున్నది కానీ కాంగ్రెస్ అధికారం రాకతో కూడా బి ఆర్ఎస్ పార్టీపై ప్రభావం పడినట్టు పరిశీలకులు తెలుపుతున్నారు చాలామంది నాయకులు కార్యకర్తలు అధికారపార్టీ వైపు ఆకర్షితులవుతారని భావిస్తున్నారు ప్రస్తుతం ఎన్నికల బరిలో ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు మానగల రామకృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని సర్పంచ్ గా నిల్చుంటున్నాడు అని అనితెలుస్తున్నది ఓసి జనరల్ గా వచ్చిన రిజర్వేషన్లు బిజెపి అభ్యర్థులు వానప్ప గారి సుధాకర్ రెడ్డి మానగల రామకృష్ణయ్య సొంత కొడుకు వెంకటేశం పోటీలు కొనసాగడం తో బిజెపి అభ్యర్థులు కూడా అభ్యర్థికి గట్టి పోటీ ఇవ్వడం జరుగుతున్నదని ప్రజలు అంటున్నారు బి ఆర్ఎస్ అభ్యర్థులు వినపడడం లేదు కానీ సమస్యాత్మకంగా జాన్సింగ్ లింగాపూర్ ఎన్నికలు మాత్రం రసవత్తంగా జరుగుతాయని ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్యం బద్దంగానే కొనసాగుతాయని కావలసిన పరిస్థితులను రామాయంపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ అధికారులు శుక్రవారం రామాయంపేట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం కొనసాగింది.

# జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు

విగ్రహ స్థాపకులు పోచమ్మ అశ్విని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు,,,,, జ్యోతిరావు సావిత్రి రావు పూలే ఆశలను కొనసాగిస్తున్న అశ్విని శ్రీనివాస్ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు,,,, రామాయంపేట నవంబర్ 28 బహుజనుల జాతీయ పితా జ్యోతిరావు పూలే 135వ జయంతి కార్యక్రమాలు శుక్రవారం రామాయంపేట సావిత్రిబాయి జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ప్రజా బీసీ సంఘం అధ్యక్షుడు మెట్టు గంగారం సంఘాల నాయకులు పాతూరి రాజు ప్రముఖ ఆంధ్రజ్యోతి మెట్టు గంగారం విలేఖరి మధ్యలో సత్యనారాయణ మాట్లాడుతూ సౌజన్య కోసం జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో సౌజన్య కోసం జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని అగ్రవర్ణాల నుండి కాపాడాడని అన్నారు బహుజనులకు జ్ఞానం రావడానికి చదువు అతి ముఖ్యమని దానికోసం ప్రజలకు విద్య 300 సంవత్సరాల క్రితమే అందించిన గణిత వారిది అన్నారు అందుకోసం ఆడవారికి కూడా మొట్టమొదటిసారిగా మన భారత దేశంలో చదువులు అందించడానికి సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సంఘానికి అంకితం చేశాడన్నారు రామాయంపేట మండల మరియు పట్టణ పరిధిలో జ్యోతిరావు పూలే గురించి తెలియని సమయంలో స్థానిక పోచమ్మల అశ్విని శ్రీనివాస్ గారూ ఎంతో శ్రమకోర్చి విగ్రహాలను స్థాపించి గొప్ప సంఘసంస్కర్తల చరిత్ర ప్రజలకు తెలియజేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ బీసీ యువజన ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు





## జిల్లా స్థాయి చెక్ ము క్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**ప్రజా జ్యోతి రామయంపేట్ నవంబర్ 28,,,**
మంజీర విద్యాలయం రామాయంపేట, విద్యార్థులు ఈరోజు నర్సాపూర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది .పదవ తరగతి .మహతి 9వ తరగతి .అఖిల ఎనిమిదవ తరగతి శివకుమార్ లు పాల్గొన్నారు. కరీంనగర్ లో డిసెంబర్ 12- 14 మధ్య లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికైన విద్యార్థులు పాల్గొంటారు.రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ కోసం కష్టపడ్డ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటా డ్రైవర్ నర్సారెడ్డి

## అంత్యక్రియల్లో ఎమ్మెల్యే సోదరులు పి చంద్రశేఖర్ రెడ్డి పి సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ తండ్రి డ్రైవర్ నర్సా రెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి సోదరులు పి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, పి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు వారి నివాసానికి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని, ఎవరు ఆధైర్య పడవద్దని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కట్టికింది సంజీవ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,అంజి రెడ్డి జాని పటేల్,బిరాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామ పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి





## సమిష్టి కృషితో ముందుకు సాగాలి మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్

**కొల్చారం (ప్రజాజ్యోతి ) నవంబర్ 28 :** ప్రతి గ్రామ పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగిరేలా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి గా కృషి చేయాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో షేక్ శాహబుద్దీన్ దర్గా ఆవరణలో గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఆదేశాలతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నాడని, ఈ విషయం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలన్నారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు క డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని, అలాగే బి ఆర్ ఎస్ నాయకులే ప్రభుత్వ పథకాలను పంచుకున్నారని అన్నారు. ఈ విషయాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి విజయ దుందుభి మోగించాలని అన్నారు. కార్యకర్తలు చాయ్ నీళ్ల తాగైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల నాయకులు గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అప్పాజీ పల్లి గ్రామం నుంచి గజిని వెంకట్ గౌడ్, కొంగోడు గ్రామం నుంచి బందెల సామిల్, తుక్కాపూర్ గ్రామం నుంచి శివప్ప గారి శ్రీశైలం, పైతర గ్రామం నుంచి ఏల్లు గారి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గా ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి అల్లు మల్లారెడ్డి, సొసైటీ ఛైర్మెన్ మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏళ్లుగారి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బండి రమేష్, విజయ్ గౌడ్, బందెల సామెల్, బండి మల్లేష్, మన్నె కిష్టయ్య, జనార్ధన్ రెడ్డి, అది నాగేశ్వర్ రావు, జోగిపేట విట్టల్, నర్సింలు, గొండ కృష్ణ, శ్రీశైలం, మన్నె శ్రీనివాస్, భూమయ్య, రమేష్, నాయిని లక్ష్మయ్య, చిన్న రాయన్న, ఏసురాజ్, అశోక్, లంబాడి పాండు, సుధాకర్, దుర్గేష్ గౌడ్, రవీందర్ గౌడ్, కంచర్ల నాగరాజ్, తుడుం రామకృష్ణ, సిద్దప్ప,, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్



**జహీరాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )**
నియోజకవర్గ మండల పరిధిలోని కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఇతర పార్టీ వర్గాలు జీర్ణించలేకపోతున్నారు. బిఆర్ ఎస్ పార్టీలో ఉండి ఉన్నంత కాలం పార్టీకి అండగా ఉండి పార్టీకి బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, మాజి సర్పంచ్ కృష్ణ, మాజి ఎంపీటీసీ బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి వార్డ్ మెంబర్ లు ఆడివయ్య, ప్రవీణ్, డైరెక్టర్ సాయిలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తల్లారి రవి కుమార్, ఆనందం, సురేష్, గోపాల్, మల్లేశం, అశోక్, యాదవులు తదితరులు ఉన్నారు.

# గులాబీ గూటికి కాంగ్రెస్, బీజేపీ నేతలు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ మరియు బీజేపీకి భారీ షాక్ తగిలింది. పలువురు కీలక నాయకులు, వివిధ స్థాయిల కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ చేరికల కార్యక్రమం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో (మాజీ జడ్పిటిసి) అమర్సింగ్, కిషోర్, నర్సగౌడ్, బిక్షపతి, నవీన్ ఇతర నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముఖ్యంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గనికి చెందిన కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు.

**బిఆర్ఎస్ రాష్టానికి సరైన నాయకత్వం**

పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ గతంలో అమలు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు. "ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల ఉన్న నమ్మకాన్ని, భవిష్యత్తులో ఈ పార్టీయే రాష్ట్రానికి సరైన నాయకత్వం ఇవ్వగలదనే విశ్వాసాన్ని మేం గుర్తించాం. అందుకే, ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీలో చేరి, గులాబీ సైనికులుగా పనిచేస్తమని ప్రకటించారు.

**పార్టీలో ప్రతి నాయకుడికి తగిన గౌరవం ఉంటుంది**

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, బీఆర్ఎస్ సిద్ధాంతాలను నమ్మి పార్టీలో చేరిన వారికి సాదర స్వాగతం పలికారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయడానికి ఇష్టపడే ప్రతి నాయకుడికి మా పార్టీలో తగిన గౌరవం ఉంటుంది. ఈ చేరికలు బీఆర్ఎస్‌ను క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేస్తాయి. ప్రజలు మాపై చూపిస్తున్న ప్రేమకు ఇది నిదర్శనమన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తలకు కంటికి రెప్పలా చూసుకుంటాం

### బాధిత కుటుంబన్ని పరామర్శించిన యువనేత సాగర్ షేట్కార్

**నారాయణాఖేడ్ నవంబర్ 28 (ప్రజా జ్యోతి)సంగారెడ్డిజిల్లా** నారాయణాఖేడ్ మండల్ కొండాపూర్ హనుమాన్ మందిర్ తండా కి చెందిన మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ తమ్ముడి భార్య చనిపోవడం తో విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ యువనేత సాగర్ షేట్కార్ వారి ఇంటికి వెళ్లి కిషన్ నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.
ఈ సందర్భంగా సాగర్ షేట్కార్ మాట్లాడుతూ.., కష్ట సుఖాల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు కంటికి రెప్పలా చూసుకుంటాం అని వాళ్ల కుటుంబాల అభివృద్ధి ధ్యేయం అని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు ఏ ఆపద వచ్చినా తనకు సంప్రదించవచ్చునితెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, రవీందర్, విట్టల్ తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ లో చేరిన మాజీ ఎంపీటీసీ

### కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే



**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 28:** నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి పైతర గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం నాడు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా ఆధ్వర్యంలో మండల నాయకులతో హైదరాబాద్ కు తరలివెల్లగా చంద్ర శేఖర్ రెడ్డి కి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. స్థానిక ఎన్నికలలో సమిష్టి కృషి చేసి అత్యధిక స్థానాలు గెలువాలని సూచించారు.మాజీ ఆయకట్టు చైర్మన్ కిష్టారెడ్డి,మాజీ మెంబర్లు రాంచేందర్, ఎర్ర మల్లేశం, సీనియర్ నాయకులు బట్ట మోహన్, బోయిని నర్సిములు, బోయిని నాగరాజు, మరెల్లి కుమార్,కొడపాక బిక్షపతి, ఎర్రోళ్ల దావీద్, జాజుల యేసయ్య, దుర్గయ్య, శంకరయ్య, ఈటేల యేసు, కుమార్, బోయిని వెంకట్ లు చేరారు.ఈ కార్యక్రమం లో యువత మండల అధ్యక్షులు సంతోష్ రావు, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,మాజీ సర్పంచ్ మురళి గౌడ్,ఆదమ్ ఎల్లేష్,రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

# బెల్టు షాపు పై పోలీసులు దాడి: ఎస్సై మహేష్

### ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నడుపుతున్న బెల్ట్ షాప్ పై సిర్గాపూర్ పోలీసుల దాడి

### నిల్వ ఉన్న 12 లీటర్లు మద్యం పట్టివేత, బెల్టు షాప్ నిర్వహికుడి పై కేసు నమోదు

**సిర్గాపూర్ నవంబర్ 28(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలోని బెల్టు షాప్ పై శుకరువారం నాడు సిర్గాపూర్ పోలీసులు రైడ్ చేశారు. మొత్తం 12.0 లీటర్ల విస్కీ, 12 బీర్ బాటిల్, 18 ఓసి, 8 ఐబీలను స్వాధీనం చేసుకుని బెల్టు షాప్ నిర్వహికుడు బసిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎస్సై మహేష్ మాట్లాడుతూ...నమ్మదగిన సమాచారం మేరకు బసిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా బెల్ట్ షాప్ నడిపిస్తున్నడన్న సమాచారం మేరకు రైడ్ చేసి బీర్ బాటిల్లు, విస్కీ బాటిల్లు మొత్తం12 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన, పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సిర్గాపూర్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై మహేష్ అన్నారు.



# జర్నలిస్టుల ధర్నాను విజయవంతం చేయాలి

**అందోలు, నవంబర్28, (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యు జే )అందోల్ తాలూకా కోశాధికారి గొర్ల కాడి కుమార్, ఉపాధ్యక్షులు డాకూరి రాజేష్ లు తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన అక్రెడిటేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, హెల్త్ కార్డులను మర్చిపోయిందని విమర్శించారు. జర్నలిస్టుల



సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఎన్నో సార్లు కలిసి చర్చించడంతో పాటు వినతి పత్రాలను అందించినప్పటికి గత 20 నెలలుగా అక్రెడిటేడేషన్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారణి విమర్శించారు. ఇప్పటికి పాత అక్రెడిటేషన్ కార్డులను పలు దఫాలుగా రెన్యూవల్ చేస్తున్నారే తప్ప కొత్త కార్డులు ఇవ్వడం లేదు. ఇదేమని అడిగితే, ఇదిగో, అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా డిసెంబర్ 3న, ఉదయం 10 గంటలకు మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేపట్టాలని నిర్ణయించిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ షాక్





### స్థానిక సంస్థల్లో ఎగిరేది గులాబీ జెండానే

**కౌడిపల్లి ప్రజా జ్యోతి, నవంబర్ 28**
కౌడిపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ, బీఆర్ఎస్ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులైన కౌడిపల్లి మండలంలోని తునికి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ సహా వివిధ పార్టీలకు చెందిన 36 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ గూటికి చేరారు.నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నూతనంగా చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అమర్‌సింగ్, మాజీ సర్పంచ్ సాయిగౌడ్, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి, యదుల్, మహేష్ గౌడ్, మధు గౌడ్, కిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకుంటాం

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, మాజీ ఎంపీ బీబీ పాటిల్



**అందోలు, నవంబర్28, (ప్రజాజ్యోతి):**స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకుంటామని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి, మాజీ ఎంపీ బీబీ పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలం పోతుల బోగుడలో చంటి ప్రభువులు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అశోక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇరువురు పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో వట్పల్లి మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బిజెపి పార్టీ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారన్నారు. మండల పరిధిలో మెజారిటీ స్థానాలు గెలుచుకునే దిశగా కార్యకర్తలు, నాయకులు సమిష్టి కృషిచేసి సత్తా చాటాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ కార్యకర్తలు మెంబర్లుగా.. సర్పంచులుగా.. పోటీ చేసి నాయకులుగా ఎదగాలన్నారు. రిజర్వేషన్ల వారీగా అవకాశం ఉన్నచోట పోటీ చేయాలన్నారు. కార్యకర్తలు నాయకులుగా ఎదిగేందుకు పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని తాము కూడా అవసరమైన చోట ప్రచారానికి అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అందోల్ అసెంబ్లీ ఇంచార్జ్ అడికె జగదీశ్వర్, చంటి ప్రభువులు, గంగ జోగినాథ్, బస్వరాజ్ పాటిల్, కల్లపల్లి శ్రీశైలం, వివిధ మండలాల అధ్యక్షులు, పోటీదారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు... ఎస్సై శంకర్

**అల్లాదుర్గం, నవంబర్28, (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శంకర్ తెలిపారు.. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు స్థానిక పోలీసులు, మెదక్ క్యూఆర్టి బలగాలతో శుక్రవారం రాత్రి అల్లాదుర్గం తో పాటు పలు గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు, వివిధ పార్టీ కార్యకర్తలు, నాయకులు సహకరించాలని కోరారు. గ్రామాలలో ఎలాంటి గొడవలు పడకుండా శాంతియుతంగా ప్రతి ఒక్కరు మెలగాలని, ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిజి ఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ పట్టణంలోని మంకల్ బ్లాంకెట్ హాల్లో మీసేవ ఆపరేటర్ సునీల్ కూతురి మెదటి జన్మదినాన్ని పురస్కరించు కొని అక్షింతలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, వారితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాములు నేత బిజీ సందీప్ మొహమ్మద్ మోయిన్ బాల్ రెడ్డి సుధీర్ వినయ్ శనవాస్ తదితరులు ఉన్నారు.

# ఒక్క అవకాశాన్ని ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్



నారాయణఖేడ్ నవంబర్ 28 ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని తిమ్మాపూర్ తండాకు చెందిన మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్ మూడో విడత జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్ తెలిపారు. శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ.,... ఎంపీ, ఎమ్మెల్యే ప్రజల ఆశీస్సులతో

ఎన్నికల బారిలో దిగుతున్నానని భారీ ఎత్తున మద్దతు తెలిపి గ్రామ అభివృద్ధికి తోడ్పడతారని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు వెంకట్ నాయక్ తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ సహకారం,నాయకులు, ప్రజల అండదండలతో తప్పకుండా విజయం సాధిస్తాననే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అదే బాటలో ముందుకు సాగాలనే సంకల్పంతో ఎన్నికల రంగంలోకి దిగుతున్నానని వెంకట్ నాయక్ తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోకాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తాను నామినేషన్ వేయగానే నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ సహకారం తో నిరుపేదలకు సహాయం అందించడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, అదే మార్గంలో తాను కూడా సేవలను అందిస్తానని వెంకట్ నాయక్ అన్నారు. తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ప్రజలను తన బంధువుల్లా భావిస్తున్నానని చెప్పారు. గతంలోమాజీ సర్పంచ్ గా ఉన్నప్పుడు కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే, ఎంపీ హాయంలో పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. ప్రజలు మళ్లీ అవకాశం ఇస్తే గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భారీగా ఎంపీ ఎమ్మెల్యేల నిధులతో సర్పంచ్ నిధులతో గ్రామాన్ని సుందరికరణిస్తానని ఆయన తెలిపారు.

# వైభవంగా బోనాల వేడుకలు



**జహీరాబాద్, నవంబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతున్న ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తక్షేత్రంలో వెలసిన మహిమాన్విత రేణుకా మాత అమ్మవారికి గ్రామస్తులు శుక్రవారం బోనాల నైవేద్యం సమర్పించారు. గ్రామం నుంచి ఊరేగింపుగా వచ్చి అమ్మ వారికి ఘనంగా బోనాలు సమర్పించారు. మాతృశ్రీ అనసూయ మాత ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలను ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. గ్రామస్తులు అమ్మ వారికి వడి బియ్యం, అభిషేకాలు, చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, దత్తగిరి మహారాజ్, ఉత్సవ కమిటీ చైర్మన్ రమేష్ పాటిల్, సభ్యులు కోట శ్రీనివాస్, నాగన్న పాటిల్, బి కృష్ణ, కోట ఆశన్న, బసవరాజ్ పాటిల్, కాశీనాథ్ పాటి, వడ్ల సంగమేశ్వర్, బోయిని ఎల్లన్న భక్తులు పాల్గొన్నారు.